ong-7_ong-7.qxd 3/14/2026 12:11 AM Page 1







# ఇండియన్ బ్యాంక్ మెగా రుణాల పంపిణీ కార్యక్రమం

**విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త**

ప్రభుత్వరంగ జాతీయ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంక్ వ్యవసాయ, వ్యాపార మరియు పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రుణాలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలోని ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయ ఆవరణలో మార్చి 12, 2026న మెగా రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ శ్రీ అవధేష్ కుమార్ పూర్బే, డిప్యూటీ జనరల్ మేనేజర్ టి. శివ కుమార్ పాల్గొని వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.76 కోట్ల విలువైన రుణాల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మాట్లాడుతూ రుణ మంజూరుకు అవసరమైన పత్రాలు సక్రమంగా సమర్పించినట్లయితే రుణాల మంజూరులో ఎలాంటి జాప్యం ఉండదని తెలిపారు. అలాగే ఇండియన్ బ్యాంక్ ద్వారా వ్యవసాయదారులు, చిన్న వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి అభివృద్ధికి బ్యాంకు కట్టుబడి ఉన్నదని పేర్కొన్నారు. అదేవిధంగా ఇండియన్ బ్యాంక్ సీబీలీవీ, హైదరాబాద్ పరిధిలోని మొత్తం 8 జోన్లలో కూడా ఇదే తరహాలో రుణాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా మొత్తం రూ.1422 కోట్ల విలువైన రుణాల మంజూరు పత్రాలను ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్ లబ్ధిదారులకు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, చీఫ్ మేనేజర్లు, వివిధ శాఖల బ్రాంచ్ మేనేజర్లు, ఖాతాదారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.







విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
26

# నర్సీపట్నంలో అట్టహాసంగా నూకాలమ్మ గరగల తొలిజాగారం

**నర్సీపట్నం, ప్రభాతవార్త**



నర్సీపట్నం పట్టణంలో వెలసిన శ్రీ నూకాలమ్మ తల్లి గరగల జాతర బుధవారం రాత్రి అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక సాగరంలో ప్రారంభమైంది. జాగారంలో భాగంగా నిర్వహించిన మొదటి రోజు ఉత్సవం కనులపండువగా సాగింది. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాత నివాసం వద్ద ఆయన సతీమణి చింతకాయల పద్మావతి ప్రత్యేక పూజలు నిర్వహించి గరగలను ప్రారంభించారు. పద్మావతి గారు మరియు వారి కుటుంబ సభ్యులు గరగలను నెత్తిపై ధరించి భక్తిశ్రద్ధలతో ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా తీసుకువచ్చారు. డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాల మధ్య సాగిన ఈ ఊరేగింపులో నర్సీపట్నం వీధులన్నీ భక్తి పారవశ్యంతో పులకించాయి. పాత ఇంటి నుండి ప్రారంభమైన ఈ యాత్ర రామాలయం వెనుక వీధి, చాకలి వీధి, ఐదు రోడ్ల జంక్షన్, వినాయక గుడి, తుని రోడ్డు, మెదరవీధి, సరస్వతి ప్రెస్ జంక్షన్, వేంకటేశ్వర స్వామి గుడి, తురకబడి, పాలగట్ సెంటర్, వెంకునాయుడు పేట, చిన్నమ్మవారి ఇల్లు, రామారావు పేట, కొత్తవీధి, గవర వీధి, కుమ్మరి వీధి మరియు కాపువీధి మీదుగా హరిజన కాలనీ వరకు తెల్లవార్లూ సాగింది. మిగతా 8..లో

# ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా వర్క్‌షాప్

**విశాఖపట్నం, మార్చి 13 ప్రభాతవార్త**



ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఈనెల 22, 23 తేదీల్లో వర్క్ షాప్ ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ శుక్రవారం ఆయన కార్యాలయంలో విడుదల చేశారు. జియోటెక్నికల్ సొల్యూషన్స్ ఫర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ ఇన్ ప్రోబ్లమేటిక్ గ్రౌండ్ అంశంపై ఈ వర్క్‌షాప్ ను నిర్వహిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య సి. ఎన్. వి. సత్యనారాయణరెడ్డి, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎసి సభ్యులుగా తిప్పల నాగిరెడ్డికు పట్టాభిషేకం

- *గజమాలతో ముంచెత్తిన పార్టీ శ్రేణులు..- నియోజకవర్గంలో పండగ వాతావరణం*
- *మాజీ సిఎం జగన్‌కు ఋణపడి ఉంటా - పీఎసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి*

**గాజువాక,మార్చి 13,ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యుడిగా గాజువాక మాజీ ఎమ్మెల్యే, ఖిరియల్ హీరోఖి తిప్పల నాగిరెడ్డి నియామకం పట్ల నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధిష్ఠానం ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడంతో శుక్రవారం నియోజకవర్గంలోని నాయకులు, అభిమానులు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో నాగిరెడ్డిని కలిసి గజమాలతో ఘనంగా సత్కరించారు. అంకితభావానికి దక్కిన గుర్తింపు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల నాగిరెడ్డి చూపిస్తున్న నిబద్ధతను, ప్రజల పట్ల ఆయనకున్న సేవాభావాన్ని గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఈ బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషకరమన్నారు. సత్కారం అందుకున్న నాగిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పీఏసీ సభ్యుడిగా అవకాశం కల్పించిన వైకాపా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు. నాగిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్, రాష్ట్రఎస్సీ సెల్ ప్రతినిధి మారేడిపూడి పరదేశి, కార్పొరేటర్లు,మహిళానేతలు పల్లాచినతల్లి, రోజరాణి, అభిమానులు, టిఎన్ఆర్ యువసేన తదితరులు ఉన్నారు.

# 15 కోట్లతో అనూహ్య ప్రగతి

- *అభివృద్ధికి చిహ్నం 82 వ వార్డు నిబద్ధత నేతగా ప్రత్యేక వరవడి*
*కార్పొరేటర్ సునీత,జానీ దంపతులకు ప్రశంసలు వెల్లువ*

**అనకాపల్లి మార్చి 13,(ప్రభాతవార్త)**



కేవలం జీవీఎంసీ పరిధిలోని ఒక వార్డులోనే 15 కోట్ల నిధులతో విభిన్న పనులు చేపట్టి తమకంటూ ఒక ప్రత్యేకతను 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత ,జానకిరామరాజు దంపతులు రుజువు చేసుకొని అభివృద్ధికి చిహ్నంగా నిలిచారని మాజీ మంత్రి గుడివాడఅమర్నాథ్ తో పాటు పలువురు ప్రముఖులు కొనియాడారు. జీవీఎంసీ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, జానకిరామరాజు పదవి వీడ్కోలు కార్యక్రమం స్థానిక వైసీపీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రస్తుత వైసిపి పార్టీలోను సుమారు మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుని అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని వైసీపీ నేత జానీ పొందగలిగారని మాజీ మంత్రి అమర్నాథ్ తో పాటు అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు సత్యవతి తదితర రాజకీయ ప్రముఖులు కొనియాడారు. కార్పొరేటర్ గా మందపాటి సునీత తమ పరిపాలన సామర్థ్యాన్ని రుజువు చేసుకొని రాజకీయాలకు అతీతంగా 82 వ వార్డు ప్రజల మనల్ని చూరగున్నారని విశాఖ నగరపాలక సంస్థ మాజీ మేయర్ గొలగాని వెంకట హరి కుమారి ఈ సందర్భంగా కొనియాడారు . మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ, వైసీపీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, అనకాపల్లి అసెంబ్లీ వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరు దిలీప్ కుమార్ తదితరులు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల జానీ నిబద్ధతను కొనియాడారు. తమ రాజకీయ ప్రస్థానంలో సహకారం అందించిన ప్రముఖులను అభినందన గ్రహీత కార్పొరేటర్ సునీత జానకిరామరాజు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వార్డు పరిధిలో మూడు పార్కుల పునర్ నిర్మాణం, పలు ప్రధాన మార్గాల అభివృద్ధి, 2.5 కోట్లతో పరశురాం పేటలో స్మశాన వాటిక అభివృద్ధి, డ్రైనేజీ కాలువలు, లైటింగ్ ఇతర మౌలిక వసతులు మెరుగు మిగతా 8..లో

# రైతుకు అన్ని విధాల అండగా ఉంటాం

- *రాష్ట్ర టిడిపిఅధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా*

**విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త**

రైతుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అగనంపూడి లో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ ప్రోగ్రాంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండేందుకు ఒక రైతుకు 20 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి అందజేస్తున్నామని అన్నారు. రైతులు ఉద్యాన పంటలు కూడా పండించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నార న్నారు. లిఫ్ట్ ఇరిగేషన్, ఉద్యాన పంటలు, గిరిజన రైతంగం కూడా నేడు అనేక చిరుధాన్యాలు పండిస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం రైతన్నకి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇల్లపు వరలక్ష్మి ప్రసాదు, రౌతు శ్రీనివాసరావు, గాజువాక బిజెపి కన్వీనర్ నరసింగరావు, గాజువాక సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాసు, వార్డు అధ్యక్షులు, కర్రి దశంద్ర, సోమశేఖర్, తాతారావు, హాస్పిటల్ డైరెక్టర్ దాసరి త్రినాథ్, ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, చందు రమేష్, మహిళా అధ్యక్షురాలు గొల్లవిలు కనకబావని , హ నిత, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# కూటమి హయంలో అభివృద్ధికి పెద్దపీట

**విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని వియంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ అన్నారు. మాడుగుల నియోజకవర్గం పరిధిలోని దేవరాపల్లి, రీ కోటపాడు మండలాల్లో రూ 1.75 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు వియంఆర్‌డిఏ పరిధిలో అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత మిగతా 8..లో



# గ్యాస్ దందాపై నిఘా

- గాజువాకలో ఆకస్మిక తనిఖీలు
- 17 సిలిండర్లు సీజ్..
సివిల్ సప్లై యాక్ట్ 6ఏ కింద కేసులు నమోదు

**గాజువాక,మార్చి 13,ప్రభాతవార్త**



గాజువాక నియోజకవర్గంలో తిష్టవేసిన గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల అక్రమ దందాపై పౌరసరఫరాల శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఏఎస్ఓ శ్రీహరి ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాపురం, షీలానగర్ ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు.. మొత్తం 17 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ వినియోగదారులపై సివిల్ సప్లై యాక్ట్ 6ఏ కింద కేసులు నమోదు చేసినట్లు, వారిని జేసీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు ఏఎస్ఓ వెల్లడించారు. అంతా లీక్.. తూతూ మంత్రంగానే దాడులు!దాడుల పర్వం ఇలా ఉంటే.. క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గాజువాక, మల్కాపురం పరిసరాల్లో యథేచ్ఛగా గృహ సిలిండర్ల వాడకం సాగుతున్నా.. కేవలం 17 సిలిండర్లు మాత్రమే పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది. దాడులకు ముందే సమాచారం లీక్ అవుతోందని, కిందిస్థాయి సిబ్బంది అండదండలతోనే ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం పైస్థాయి అధికారుల నుంచి ఒత్తిడి వచ్చినప్పుడు మాత్రమే తనిఖీలు చేస్తున్నారని, మిగిలిన రోజుల్లో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ దృష్టి సారించాలని పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# గంగవరానికి బస్సు కష్టాలు..!

- *400 మంది విద్యార్థులకు ఒక్కటే సర్వీసు*
- *అదనపు బస్సులు కేటాయించాలని గ్రామస్థుల విన్నపం*

**గాజువాక,మార్చి 13,ప్రభాతవార్త:**




గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ మండలం గంగవరం గ్రామంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక గ్రామస్థులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సుమారు 300 నుంచి 400 మంది వరకు విద్యార్థులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉదయం 7:50 గంటలకు వచ్చే ఒకే ఒక బస్సుపై ఆధారపడాల్సి వస్తోంది. ఆ బస్సు కూడా సమయపాలన పాటించకపోవడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల అదనంగా మరో బస్సును ఏర్పాటు చేసినప్పటికీ, అది కేవలం ఉదయం, సాయంత్రం ఒక్కోసారి మాత్రమే వస్తుండటంతో ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి కనీసం రెండు బస్సులను కేటాయించాలని ఉదయం 5:30 గంటల నుంచి ఒకదాని తర్వాత ఒకటి నిరంతరాయంగా బస్సులు నడపాలని పొరుగున ఉన్న గంట్యాడ గ్రామం నుంచి ఇప్పటికే 67 బస్సులు ఉదయం 5:30 నుంచి నడుస్తున్నాయి. వాటిలో కనీసం ఒక్క బస్సునైనా గంగవరానికి మళ్లించి ఇక్కడి రవాణా కష్టాలను తీర్చాలని ఆర్టీసీ అధికారులను గ్రామస్థులు కోరుతున్నారు.

# విశాఖపట్నం సౌత్ నియోజకవర్గానికి పరిశీలకులుగా వైకాపా రాష్ట్ర నేత "వీసం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల సమన్వయ కర్తల నియామకంలో భాగంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఉన్న వీసం రామకృష్ణ లను మాజీ ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమిస్తూ కేంద్ర కమిటీ ఉత్తర్వులను శనివారం రాత్రి ప్రకటించారు. ఈ మేరకు రామకృష్ణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఏ నమ్మకంతో అయితే ఆ నియోజకవర్గానికి పరిశీలకులుగా నియమించారు. ఆమెకు పని చేస్తానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రామకృష్ణ ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు.

# ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ను ఘనంగా సత్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి..

- *రెండు సంవత్సరాలు కలిసి పనిచేసినందుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు...*
- *మొదటి అంతస్తు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు..*

**ఎలమంచిలి, మార్చి 13, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలోని మున్సిపల్ కౌన్సిలర్ చివరి సమావేశాన్ని శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మొదటి అంతస్తు భవనాన్ని సుమారు 50 లక్షల రూపాయలు నిర్మించారు. ఈ భవనాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత మున్సిపాలిటీలోని ఈ రెండు సంవత్సరాలు తనతో కలిసి పని చేసిన మున్సిపల్ కౌన్సిల్ మెంబర్లు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధిలో పథకంలో నడిపించడానికి సహకరించి, మున్సిపాలిటీలో డ్రైనేజీ రోడ్లు యానాద్రి కాలువ ఆధునీకరణ పనులను నిర్వహించామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా ప్రజలకు తాగునీటి సరఫరాను సరఫరా చేసామని అన్నారు. కాలవలోని సిల్ట్ తీయించడం వల్ల దోమలను అరికట్టామని అన్నారు. యానాద్రి కాలువ ఆధునికరణ పనులను మిగతా 8..లో



# అవంతి "అవెన్సిస్ 2కె26" యువజనోత్సవాలలో ఉప్పొంగిన ఉత్సాహం

- *కృషి, పట్టుదల, శ్రమ, కష్టపడేతత్వం, ఓర్పు ఉంటే ఏదైనా సాధించవచ్చునని అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు*



**విశాఖపట్నం, మార్చి 13, ప్రభాతవార్త**

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస కళాశాలలో "అవెన్సిస్ 2కె26" రెండు రోజులు పాటు జరగనున్న జాతీయ యువజనోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అవంతి కళాశాలలకు ఒక ప్రత్యేకత ఉంది, ఎటువంటి కార్యక్రమమైనా ముందుగా ప్రవేశపెట్టేది అవంతి విద్యాసంస్థల లోనే, అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు ట్రెండ్ ఫాలో అవ్వదు, ట్రెండ్ సెట్ చేస్తుందని చెప్పారు, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థులకు కూడా సాంకేతిక విద్యను అందించాలని ఉద్దేశంతో అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు



ముందుంటాయని రాబోయే రోజుల్లో అవంతి విశ్వవిద్యాలయముగా మార్చబోతున్నామని వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి ముందుగా మీ తల్లిదండ్రులను ప్రేమించాలి, అలాగే చదువును ప్రేమించాలి, మిగతా 8..లో

